జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

నిజామాబాద్

శుక్రవారం 26 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 143 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రభుత్వ సెలవుదినం : రాములకృష్ణ ద్వాదశి, మొహరం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఎస్ఐఆర్ సర్వేకు పూర్తి సహకారం అందించాలి



ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ తారాబాయి తెలిపారు.గురువారం మండలంలోని రుద్రూర్ ,అంబం(ఆర్),రాయకూర్ క్యాంప్,అక్బర్‌నగర్, సులేమాన్‌నగర్ తదితర గ్రామాల్లో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ ఎన్యుమరేషన్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తారాబాయి మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కుటుంబం పూర్తి సహకారం అందించాలని కోరారు.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాలను నింపే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని ,ఓటర్లు తమ పేరు,వయస్సు, చిరునామా,కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని సరైన విధంగా అందించాలని సూచించారు. తప్పు వివరాలు నమోదు చేస్తే భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు .ప్రజలు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచి బీఎల్ఓలకు అందించాలని కోరారు.



## కోటగిరి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్

కోటగిరి పోలీస్ స్టేషన్ పర్యవేక్షించిన నిజాంబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గురువారం స్టేషన్ల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి. గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., కోటగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ట్రాఫిక్ పోలీసుల స్పష్టత



## తీర్మాన్‌పల్లిలో ఘనంగా 'యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ'

పాల్గొన్న్నానూ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పోలీసుల పిలుపు



## మూడు రాష్ట్రాల రైతులకు

# కొత్త ఆశ

- తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం
- తుంగభద్ర నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభం
- చరిత్రలో నిలిచే ఘట్టమన్న రేవంత్
- మూడు రాష్ట్రాల రైతులకు ప్రయోజనమని స్పష్టీకరణ
- జల వివాదాలకు పరిష్కారం కావాలని ఆకాంక్ష
- కృష్ణా-గోదావరి సమస్యల పరిష్కారమవుతాయని ఆశాభావం
- రాజోలిబండకు కేటాయించిన 15 టీఎంసీల్లో మేం నాలుగైదు టీఎంసీలే వాడుకుంటున్నాం



హైదరాబాద్

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుం దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోందని చెప్పారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలను తుంగభద్ర తీరుస్తుం దన్న ఆయన తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత అని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యలకు

- మిగతా3లో

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ట్రాఫిక్ పోలీసుల స్పష్టత

**నిజామాబాద్, ప్రజాజ్యోతి :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నమోదయ్యే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాలను జప్తు చేయడం, నిలిపివేయడంపై నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసు శాఖ స్పష్టత ఇచ్చింది. నందిపేటకు చెందిన న్యాయవాది మచర్ల విజయ్ సామ్రాట్ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. మద్యం సేవించి వాహనం నడిపినంత మాత్రాన వాహనాన్ని జప్తు చేయడం లేదా నిరవధికంగా నిలిపి ఉంచడం లేదని అధికారులు తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను పాటిస్తూ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నప్పుడు, మద్యం సేవించని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తికి వాహనాన్ని అప్పగిస్తామని వివరించారు. వాహనదారుడు ఒంటరిగా ఉంటే, అతడి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు సమాచారం ఇచ్చి వాహనాన్ని వారికి అప్పగిస్తామని తెలిపారు. ఎవరూ అందుబాటులోకి రాని పరిస్థితుల్లో వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఉంచుతామని, అనంతరం యజమాని ఆర్సీ, గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ చూపితే వాహనాన్ని విడుదల చేస్తామని వెల్లడించారు. తెలంగాణ హైకోర్టు డబ్ల్యూపీ నెం.1647/2021, డబ్ల్యూపీ నెం.38805/2025 తీర్పులతో పాటు తెలంగాణ మోటార్ వెహికల్ రూల్స్--1989లోని రూల్ 448-ఏ ప్రకారమే ఈ విధానం అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం తెలిపింది. దీంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ప్రజలకు స్పష్టత లభించినట్లయింది.

# కోటగిరి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్.






**కోటగిరి, జూన్ 25, ప్రజా జ్యోతి.** కోటగిరి పోలీస్ స్టేషన్ పర్యవేక్షించిన నిజాంబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గురువారం స్టేషన్ల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి. గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., కోటగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కోటగిరి పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24*7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్ , రుద్రూర్ సీఐ శ్రీ కృష్ణ , కోటగిరి ఎస్సై జి. శ్రీనివాస్ యాదవ్, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐఆర్ సర్వేకు పూర్తి సహకారం అందించాలి

## ఎన్యుమరేషన్ ఫారాల్లో సరైన వివరాలు నమోదు చేయాలి: తహసీల్దార్ తారాబాయి



**రుద్రూర్, జూన్ 25:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ తారాబాయి తెలిపారు.గురువారం మండలంలోని రుద్రూర్ ,అంబం(ఆర్),రాయకూర్ క్యాంప్,అక్బర్‌నగర్, సులేమాన్‌నగర్ తదితర గ్రామాల్లో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ ఎన్యుమరేషన్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తారాబాయి మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కుటుంబం పూర్తి సహకారం అందించాలని కోరారు.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాలను నింపే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని ,ఓటర్లు తమ పేరు,వయస్సు, చిరునామా,కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని సరైన విధంగా అందించాలని సూచించారు. తప్పు వివరాలు నమోదు చేస్తే భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు .ప్రజలు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచి బీఎల్ఓలకు అందించాలని కోరారు.మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం,కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించడం,చిరునామా మార్పులు మరియు ఇతర వివరాల్లో సవరణలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ సర్వేను విజయవంతం చేసేందుకు గ్రామస్థులు సహకరించాలని,బీఎల్ఓలు సేకరించే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన సమాచారం అందించాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాబాయి, సర్పంచులు ఇందూరు సునీతచంద్రశేఖర్, కుర్లెపు గంగాధర్,ఇతర ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నందిపేటలో ఎస్ఐఆర్ సర్వే ప్రారంభం.



**(నందిపేట్ ప్రజాజ్యోతి )** నందిపేట మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇన్యూమరేషన్ ఫారాన్ని నందిపేట గ్రామ సర్పంచ్ ఎర్రం లింగంకు మండల తహసీల్దార్ సంతోష్‌రెడ్డి గురువారం అందజేశారు. ఓటరు జాబితా శుద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం చేపడుతున్న ఈ సర్వేలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంతోష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మండలంలోని బీఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## యూరియా యాప్ కు సంబంధం లేకుండా పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు యూరియా ఇవ్వాలి- సిపిఐ డిమాండ్.



**కోటగిరి, జూన్ 25, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గతంలో ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములకు యూరియా అవసరమై రైతులు యూరియా కోసం బుక్ చేస్తే వారికి యాప్ లో భూమి చూపించడం లేదని,ఇంకా కొంత మంది రైతులకు నెట్ వర్క్ పనిచేయకపోవడంతో యూరియా బుక్ అవడం లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఈ తరుణంలో యూరియా లేకపోతే ఇతర మందులను కలిపి పొలంలో చల్లడం ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా యాప్ ను తొలగించి పట్టా ఉన్నటువంటి ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలను నిలిపివేసే కుట్రలో భాగంగానే నేటి నుండి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎస్ఐఆర్ లో ప్రతి ఓటరు తమ కుటుంబ వివరాలతో బిఎల్ఓ లకు సహకరించి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసుకోవాలని లేనిచో సంక్షేమ పథకాలు నిలిపివేసే అవకాశముందని ప్రజలకు, ఓటర్లకు తెలిపారు.సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్, నాయకులు, పి.సాయిలు, హనుమాన్లు, శివ,లతీఫ్ పాల్గొన్నారు.

## నందిపేటలో పల్స్ పోలియోపై అవగాహన సదస్సు



**( ప్రజా జ్యోతి నందిపేట్ )** జూన్ 28, 29, 30 తేదీల్లో జరుగ నున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నందిపేట మండలంలో విజయవంతం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారి డా. ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి,వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు తెలిపారు. హెల్త్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు, వలంటీర్లకు ప్రత్యేక ఓరియంటేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## నందిపేటలో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నందిపేట మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి అధికారులు మానవహారం నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ ఐ వినయ్ పిలుపునిచ్చారు.

# హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్

మహా సభకు బయలుదేరిన సిరికొండ మండల ఉప సర్పంచ్ ఫోరం..

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 25** రాష్ట్ర ఉప సర్పంచ్ ఫోరంలో పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన సిరికొండ ఉపసర్పంచులు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అయినాల శ్రీకాంత్, సిరికొండ ఉప సర్పంచ్ గ్యామ శోభన్,చిన్న వాల్గొట్ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రామడుగు ఉప సర్పంచ్ నవీన్, చీమన్‌పల్లి ఉప సర్పంచ్ రాజేందర్, వర్జిన్ తండా ఉప సర్పంచ్ మోహన్,తాటిపల్లి ఉప సర్పంచ్ దేవేందర్,ఉన్నారు.



# కొల్లూరులో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఎం ఏ హకీమ్

ఫోటో రైట్ అప్, పరిశీలిస్తున్న చిత్రాలు



**పొతంగల్ , ప్రజా జ్యోతి,** జూన్ 25 పోతంగల్ మండలాల్లోని కొల్లూరు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను గురువారం బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకర్త ఎంఏ హకీమ్ పరిశీలించారు బూతు స్థాయిలో జరుగుతున్న ఫారాల పంపిణీ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు తన వెంట కార్యకర్తలు ఆరిఫ్, హనుమంతు, సుదం సాయిలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనకు ఎస్ఐఆర్ కీలకం.

. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్.



**రెంజల్,జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రెంజల్ మండల కేంద్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది.గురువారం మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్,ఎన్నికల సిబ్బంది కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఓటరు జాబితాలో ఉన్న తప్పులు,లోపాలను సరిదిద్దేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రజలు సహకరించాలని కోరారు.కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు,వివరాల సవరణ వంటి అంశాలకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు.ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సరైన వివరాలు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సకాలంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, రెవిన్యూ సిబ్బంది, గౌతమ్, సిఏ కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అనారోగ్యంతో బాధపడుతున్న బనావత్ పత్తికి రూ.1.50 లక్షల ఎల్ వో సి అందజేత

**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్25** భీంగల్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన బనావత్ పత్తి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో, వైద్య ఖర్చుల కోసం రూ. 1,50,000 ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.ఈ మేరకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎల్ ఓ సి కాపీని రోగి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తమ చికిత్స కోసం ఎల్ ఓ సి మంజూరు చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే గారికి బనావత్ పత్తి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# మ్యాపింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు...



**ప్రజా జ్యోతి.బోధన్ జూన్ 25..** బోధన్ మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని 13వ బూత్ లో ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫారం లను అందజేసి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ హనుమాండ్లు, వార్డు మెంబెర్స్ తదితరులు ఉన్నారు.

# యాప్ ద్వారానే ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ: అధికారుల ఆదేశం





**ఇందల్వాయి, జూన్ 25,( ప్రజా జ్యోతి ):** ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు విస్తృతంగా పర్యటించారు. గురువారం మండలంలోని చంద్రాయన్ పల్లి, ఎత్తుతాండా, గన్నారం మరియు మేగ్య నాయక్ తాండాలను అధికారులు సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సంబంధిత బీఎల్ఓలు తమకు కేటాయించిన ఎన్యుమరేషన్ ఫారాలను కచ్చితంగా మొబైల్ యాప్ ద్వారానే ఆన్‌లైన్ విధానంలో పంపిణీ చేయాలని ఆదేశించారు. సాంకేతికతను ఉపయోగించుకుంటూ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

**సర్పంచ్‌లు, వీఐపీలకు ఫారాల అందజేత:**

పర్యటనలో భాగంగా చంద్రాయన్ పల్లి సర్పంచ్ రఘు, మేగ్య నాయక్ తాండా సర్పంచ్, అలాగే గన్నారంలోని సంబంధిత సర్పంచ్‌లు మరియు స్థానిక వీఐపీలకు ఎన్యుమరేషన్ ఫారాలను అధికారులు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, జీపీఓలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనకు ఎస్ఐఆర్ కీలకం: పత్తి రాము



**రుద్రూర్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది.గురువారం మండల కేంద్రంలోని 68వ పోలింగ్ బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్నికల సిబ్బంది కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి పత్తి రాము మాట్లాడుతూ,ఓటరు జాబితాలో ఉన్న తప్పులు,లోపాలను సరిదిద్దేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రజలు సహకరించాలని కోరారు.కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు,వివరాల సవరణ వంటి అంశాలకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు.ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సరైన వివరాలు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సకాలంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్,బీఎల్ఏ అడప సాయిలు, బీఎల్ఓ అజ్మలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి సన్నిధిలో అన్నపూజ, అన్నప్రాసన, అన్నదానం

**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్25** సాయినాథునికి వెండి బొట్టు బిళ్ళ బహూకరించిన దాత వేల్పూర్ సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్యాన మందిరంలో భజనలు చేశారు. గోశాలలో గోపూజ చేశారు. పాకశాలలో అన్న పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం చుట్టూ పల్లకి సేవ నిర్వహించి ఉపాలయాల్లో నారికేళం సమర్పించారు. వేల్పూర్ కు చెందిన రాజారపు అంకిత నవీన్ కుమార్ దంపతుల కుమార్తె రాజారపు సహస్ర పుట్టినరోజు సందర్భంగా చంటి లక్ష్మీ బాలయ్య కుమారుడు కోడలు సంటి అక్షయ బాలకృష్ణల కుమార్తె చిరంజీవి భాష్వికకు అన్నప్రాసన చేయించారు. సాయిబాబాకు వెండి బొట్టు బిళ్ళను బహుకరించారు.అన్నదాతల్ని ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో రాజారపు సాయిరాం బాల్రాజ్, అబ్బగోని జగదీశ్వర్ గౌడ్, నోముల గంగారెడ్డి, కోరెం నర్సాగౌడ్, దమ్మాయి లక్ష్మి, మహేందర్, కంకణాల రాజేశ్వర్, కండక్టర్ నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, సాయి సేవకులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్సిపి జిల్లా ప్రెసిడెంట్ మాలవత్ విట్టల్ నాయక్ జన్మదిన వేడుకలు.

**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 25** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్సిపి జిల్లా అధ్యక్షుడు మాలవత్ విట్టల్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యాలతో ఉండి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వసంత్ రావు రాథోడ్ తో పాటు తాంద్రా అంజయ్య, మెట్టు శాంసన్, నీరెడీ దేవరాజ్, ఎడ్ల ఆనంద్, రాజేశ్వర్, ఎడెల్లి సోమనాథ్, మొహమ్మద్ ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలు మన భవిష్యత్తుకు శత్రువులు : ఎస్సై రామకృష్ణ

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 25** సిరికొండ మండలంలో యాంటీ డ్రగ్ వీక్ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో ఈరోజు తూశీపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు ఆర్థిక నష్టాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. యువత మరియు విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది కలిసి గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామ మధ్యలో విద్యార్థులందరూ కలిసి మానవహారం ఏర్పాటు చేసి, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి", "మాదకద్రవ్యాలు మన భవిష్యత్తుకు శత్రువులు" వంటి నినాదాలతో డ్రగ్స్ నిర్మూలనకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మెన్ కు ఆత్మీయ సన్మానం,.

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 25..**బోధన్ పట్టణంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీల శంకర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పోరేషన్ సభ్యులు గడుగు గంగాధర్ గురువారం తన నివాసంలో ఆత్మీయ సన్మానం చేశారు.ఏఎంసీ చైర్మెన్ గా రైతులకు ఉత్తమ సేవలు అందించి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, డిస్కో సాయిలు తదితరులు ఉన్నారు.



# పొతంగల్ లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం.

ఫోటో రైట్ అప్, అధికారి చిత్రం.

**పోతంగల్, ప్రజా జ్యోతి, జూన్ 25** పొతంగల్ మండలాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 14 గ్రామాల పరిధిలో గల 29 పోలింగ్ కేంద్రాలలో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రారంభించినట్లు ఎమ్మార్వో సందీప్ కుమార్ తెలిపారు. బి ఎల్ వో లు, సూపర్వైజర్లు, బూతు లెవల్ ఏజెంట్ల సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్, ఫారాల పంపిణీ జరుగుతోందని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తన వెంట మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ శివపంచాయతన అభయాంజనేయ స్వామి పదో వార్షికోత్సవం. లక్ష తమలపాకుల పూజ హోమం బోధన్ చెక్కి క్యాంపులో...

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 25....** బోధన్ పట్టణంలోని చెక్కి క్యాంప్ లో శివ పంచాయతన అభయాంజనేయ స్వామి పదవ వార్షికోత్సవం లక్ష తమలపాకుల పూజ ప్రత్యేక హోమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అందరు పాల్గొని హోమం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అలాగే కి ఆంజనేయ స్వామికి తమలపాకులతో పండ్లతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది ఈ హోమం పూజ కార్యక్రమానికి గ్రామస్తులందరూ ముందుకు వచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు లక్ష తమల పాకులా పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పదవ వార్షికోత్సవం చాలా ఘనంగా నిర్వహించుకున్నారు



# మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

**ఆర్థిక ఇబ్బందులతో అందని వైద్యం**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అన్సాన్ పల్లి మహిళ మృతి**

**భర్త, తండ్రి దుబాయ్‌లో ఉండగానే విషాదం**





**ఇందల్వాయి, జూన్ 25, ( ప్రజా జ్యోతి ):** కుటుంబంలో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం కారణంగా ఓ వివాహిత మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇందల్వాయి మండల పరిధిలోని అన్సాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిరికొండ మండలం హుస్నేనగర్ గ్రామానికి చెందిన పెద్దంగంటి నరసయ్య కుమార్తె తాళ్ల శ్రావణి (26)కి, అన్సాన్ పల్లి కి చెందిన ప్రవీణ్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవనోపాధి నిమిత్తం శ్రావణి భర్త ప్రవీణ్, తండ్రి నరసయ్య కొద్దిరోజుల క్రితం దుబాయ్ వెళ్లారు. ?అయితే, గత కొంతకాలంగా శ్రావణి మానసిక స్థితి సరిగా లేక అప్పుడప్పుడు భయాందోళనలకు గురవుతుండేది. ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెకు సరైన వైద్య చికిత్స అందించలేకపోయారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రావణి, ఈ నెల 23న ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు వేసుకుని చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. గమనించిన స్థానికులు, బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం (జూన్ 25న) శ్రావణి మృతి చెందింది. మృతురాలి తండ్రి నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందల్వాయి ఎస్. ఎచ్. ఓ సుమలత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమం



కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైంది. మన బాల్కొండ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు బి ఎల్ ఏ ఎస్ అందరూ ఈ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలి: కొత్త ఓటర్ల నమోదు: 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడికి ఓటు హక్కు కల్పించడం. తప్పుల సవరణ: ఓటర్ కార్డుల్లోని తప్పులను సరిదిద్దడం.?నకిలీ ఓట్ల తొలగింపు: మరణించిన వారి, వలస వెళ్లిన వారి మరియు నకిలీ ఓట్లను తొలగించడం. మన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని కోరుతున్నా అని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి శాఖ చైర్మన్ ఈరవత్రి అనిల్ తెలిపారు. ఈరోజు పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# తీర్మాన్‌పల్లిలో ఘనంగా 'యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ'

**పాల్గొన్నౕనూ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది**

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పోలీసుల పిలుపు**







**ఇందల్వాయి, జూన్ 25,( ప్రజా జ్యోతి )** సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు డ్రగ్స్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ఇందల్వాయి మండలం తీర్మాన్‌పల్లి గ్రామంలో భారీ యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ర్యాలీలో విద్యార్థులు అవగాహన ప్లకార్డులు ప్రదర్శిస్తూ, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించండి" అంటూ చేసిన నినాదాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. మాదక ద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, విద్యా, కుటుంబ మరియు సామాజిక దుష్ప్రభావాలపై ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.

**పోలీసు అధికారుల సూచనలు:**

కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ఉండే చట్టపరమైన కఠిన చర్యల గురించి వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమానాస్పద డ్రగ్స్ విక్రయాలు లేదా కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ?గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించిన ఈ కార్యక్రమం, చివరగా విద్యార్థులు, గ్రామస్థులందరితో కలిసి 'యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ' చేయించడంతో ముగిసింది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గంజాయి పై విద్యార్థులకు అవగాహన



**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్25** మన ఊరు – మన భద్రత' కార్యక్రమంలో భాగంగా గురు వారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీఐ బాల్కొండ ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు.మానవ హారం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సీఐ జాన్ రెడ్డి,ఎస్సై శైలేందర్ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ హుస్ ఖాకి - ప్రజల ఆందోళన









ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 25 తెలంగాణ ప్రభుత్వశీ విద్యను బలోపీతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటిచడం పట్ల బాల్కొండ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ బాల్కొండ లో కాకుండ భేంగల్ మండలంలో పెట్టడం ఏమిటని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి .సత్య గౌడ్ సెక్రెటరీ బి.ఆర్ నర్సింగ్ రావు గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక జిల్లా పరిషద్ హై స్కూల్లో పెడితే బాల్కొండ నియోజకవర్గ విద్యార్థులకు మేలు జరుగు తుందని అన్నారు.బాల్కొండ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్,తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బీంగల్ మండలం గోన్ గొప్పుల లో పెట్టడం వలన ఈ ప్రాంత విద్యార్థులు అక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదని వారు అన్నారు. బాల్కొండ లోనే ఉన్నత పాఠశాల లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను అలాగే మోడల్ స్కూల్ ప్రక్కన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తే పక్కన (మినీ స్టేడియం) గ్రౌండ్ కూడా వాడుకునే అవకాశాలు ఉన్నాయని ఆ రకంగా బాల్కొండ లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**బాల్కొండ నియోజక వర్గ కేంద్ర ఉనికిని కోల్పోతుందా ?**

దేశ స్వతంత్రం నుండి బాల్కొండ నియోజకవర్గం నుండి కే. ఆర్. సురేష్ రెడ్డి,ఏం.ఎల్. ఏ గ ఉంటూ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గ పనీ చేసారు.వేముల ప్రశాంత్ రెడ్డి,ఏం.ఎల్. ఏ గ ఉంటూ రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉండి కూడా బాల్కొండ కంటే జనాభాలో తక్కువ ఉన్న భేంగల్ మున్సిపాలిటీ చేయించారాని ప్రజల్లో అసంతృప్తి ఉంది.పైగా ఇటీవల బాల్కొండ కు రావలసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్
కూడా భేంగల్ మండలం గోన్ గొప్పుల కు గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తుంది.

**భీంగల్‌లో సబ్ కోర్టు కూడా**

బీంగల్ మండల కేంద్రంలో సబ్ కోర్టు మాజూరి కావడం భవనం సిద్ధం, అదనపు మరమ్మతులకు రూ.15 లక్షల మంజూరు కూడా చేసారు.
దీంతో బాల్కొండ అసెంబ్లీ నియోజక కేంద్రం కూడా బెంగల్ కు మార్పు చేసె ఆలోచనలో ఉన్నట్లు తేలుస్తుందని బాల్కొండ ప్రజలు, పౌరులు ఆందోళనతో ఉన్నారు.

**బాల్కొండ ఏం. ఎల్. ఏ. లు యోదాను యోదులే**

దేశ స్వతంత్రం నుండి బాల్కొండ పేరుకే అసెంబ్లీ నియోజక వర్గశీ కే.అనంత రెడ్డి, కే. వి. రంగారెడ్డి గడ్డం రాజారాం,సుశీల రాజారాం, జి.మధుసూదన్ రెడ్డి, కే.ఆర్. సురేష్ రెడ్డి, (రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గ పనీ చేసారు) అనిల్ కుమార్ ఈరవత్రి,వేముల ప్రశాంత్ రెడ్డి,(రోడ్లు భవనాల శాఖ మంత్రిగ పనీ చేసారు, ప్రస్తుతం ఏం. ఎల్. ఏ. గ కొనసాగుతున్నారు.అశీగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు బాల్కొండ లో ప్రభుత్వ భూములు ఉన్న బాల్కొండ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అలాగే మోడల్ స్కూల్ ప్రక్కన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు యువజన సంఘాల వారు ప్రశ్నిస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో ఈనెల 28న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 25** సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్28న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ తెలిపారు మొదటి రోజు అన్ని గ్రామంలో ప్రత్యేక బూత్ ల ద్వారా పోలియో చుక్కలు వేయన్నట్లు తర్వాతే రెండో, మూడు రోజుల్లో ఇంటింటికి వెళ్లి మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్టు ఇప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల పిల్లల వరకు పోలియో చుక్కలు తల్లిదండ్రులు వేయించాలని ఆయన పేర్కొన్నారు

# చిట్టాపూర్ లో రోడ్డు ప్రమాదం ట్రాక్కు నడిపిన బాలుడు






**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 25** నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రానికి సమీపంలోని చిట్టాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద గురువారం (25-06-2026) మధ్యాహ్నం ప్రాంతంలో హర్యానా రాష్ట్రానికి చెందిన ట్రక్ హెచ్.ఆర్.నెం. 47 జి. 5955 ను బాలుడు నడపటం వల్ల అదువు తప్పి హైదరాబాద్ నుండి నాగపూర్ వెళ్తున్న కుటుంబం ఏం.హెచ్ 8498 కారును ఢీ కొనడంతో కారు పూర్తిగా ద్వాసం జరిగింది, అదే సమయంలో జతీయ రహదారి వెంట వెళ్లే ప్రయానికులు హుటాహుటీనా కారులోని(04) కుటుంబ సభ్యుల్ని బయటికి తీయడం, ప్రాణ పాయం నుండి బయట పడటంతో రోడ్డు పై ఉన్న ప్రయానికులు ఊపిరి పీల్చు కొన్నారు.సంఘటన స్థలాన్ని బాల్కొండ పోలీస్ అధికారి సైలెందర్ నెత్రుత్వంలో పోలీస్ సిబ్బంది చేరుకొని విచారణ చెప్పట్టారు.

# వేడెక్కిన నార్త్ పాలిటిక్స్



త్వరలో కేంద్ర మంత్రివర్గంతో పాటు బీజేపీ సంస్థాగత నిర్మాణంలో పెద్ద ఎత్తున మార్పులకు అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో ఉత్తరాదిన పాలిటిక్స్ హీటెక్కాయి. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. 2027 ప్రారంభంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో తమ పట్టును బలోపేతం చేసుకునే వ్యూహంలో భాగంగానే బీజేపీ కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణపై కసరత్తు చేస్తోందని తెలుస్తోంది.కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ రాజ్యసభ పదవీ కాలం ముగియడం, ఆయనను మళ్లీ ఎగువ సభకు పంపకూడదని నిర్ణయించడంతో కేంద్ర కేబినెట్‌లో కేరళ ప్రాతినిధ్యంపై కొత్త చర్చ మొదలైంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మంత్రివర్గంలో కేరళకు మరో అవకాశం ఉంటుందా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం కేరళ నుంచి ఉన్న ఏకైక బీజేపీ మంత్రి, నటుడు సురేష్ గోపి మాత్రమే. ఆయన త్రిసూర్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించి మోదీ కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. కేంద్ర కేబినెట్ భేటీ కానుందని, ఆ తర్వాత మంత్రుల శాఖల మార్పు లేదా కొత్త వారికి కేబినెట్ లోకి తీసుకోవడంపై ప్రకటన రావచ్చని తెలుస్తోంది. ఇద్దరు కేంద్ర మంత్రులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టూలను బీజేపీ మళ్లీ రాజ్యసభకు పంపలేదు. మరోవైపు బిట్టూ ఇంకా రాజీనామా చేయలేదు. అయితే, తాను పంజాబ్ రాజకీయాల్లోకి తిరిగి వస్తున్నానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు.'ఒక వ్యక్తి, ఒకే పదవి' బీజేపీ రూల్ పాటించడం ద్వారా మరో ఇద్దరు మంత్రులకు పదవీగండం ఉంది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన హర్ష్ మల్హోత్రా, ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ జాబితాలో ఉన్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో బీజేపీ నిబంధనల ప్రకారం పంకజ్ చౌదరి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న యూపీలో, గత అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ బీజేపీకి గట్టి షాక్ ఇచ్చారు.దీంతో కేంద్ర ప్రభుత్వం పంకజ్ చౌదరి స్థానంలో మరో ఓబీసీ లేదా దళిత నేతకు.. ముఖ్యంగా పూర్వాంచల్ ప్రాంతానికి చెందిన వారికి మోదీ కేబినెట్‌లో చోటు కల్పించవచ్చు. సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌ల (వెనుకబడిన, దళిత, మైనారిటీ) ఫార్ములాను తిప్పికొట్టేందుకు బీజేపీ ఈ మార్పుల ద్వారా కొత్త వారికి ఛాన్స్ ఇచ్చి యూపీలో సోషల్ బ్యాలెన్స్ సాధించాలని చూస్తోంది.వచ్చే ఏడాది పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. రవ్‌నీత్ బిట్టూ రాజ్యసభ పదవీ కాలం ముగియడంతో పంజాబ్ నుంచి ఒక మంత్రి పదవి ఖాళీ అవుతుంది. బీజేపీ ఇక్కడ కేవల్ సింగ్ ధిల్లాన్‌ను పంజాబ్ అధ్యక్షుడిగా నియమించింది. ఒక హిందువుకు కేబినెట్‌లో అవకాశం ఇస్తుందని సమాచారం. మంత్రి పదవి రేసులో రాఘవ్ చద్దా, సునీల్ జాఖడ్, తరుణ్ చుగ్ పేర్లు వినిపిస్తున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా మణిపూర్ హింసాత్మక జ్వాలల్లో నలిగిపోతోంది. ఇక్కడ మైతేయి, కుకీ వర్గాల మధ్య జాతి సంఘర్షణలకు పెద్ద చరిత్రే ఉంది. ఈ అంశంపై ప్రతిపక్షాలు వీధుల నుంచి పార్లమెంట్ వరకు మోదీ ప్రభుత్వంపై విమర్శల దాడి చేస్తున్నాయి. ఎన్నికల కంటే ముందే ఏ వర్గంలోనూ అసంతృప్తి తలెత్తకుండా ఉండేందుకు, ఇక్కడి వివిధ వర్గాల నాయకులకు కేబినెట్ లేదా పార్టీ సంస్థాగత పదవుల్లో చోటు కల్పించి సమతుల్యతను సాధించాలని బీజేపీ భావిస్తోంది.

# బ్రిటిష్ 'లేబర్' గట్టెక్కేదెలా?



అధికారానికి దూరంగా దాదాపు 14 యేళ్ల సుదీర్ఘ నిరీక్షణలో గడిపిన లేబర్ పార్టీని 2024 జూలైలో విజయపథాన నడిపించి, 411 సీట్లు సాధించిపెట్టిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రెండేళ్లు తిరక్కుండా విఫల నేతగా ముద్రపడి నిష్క్రమించబోతున్నారు. ఆయన స్థానంలో పార్టీ నేతగా ఎన్నికై వచ్చేనెల 17 తర్వాత ప్రధాని పగ్గాలు చేపడతారని అందరూ భావిస్తున్న ఆండీ బర్న్‌హామ్ గురించి పార్టీలో అంచనాలు దండిగానే ఉన్నాయి. బర్న్‌హామ్ వాటిని అందుకోగలిగితే 2029లో పార్టీ మరోసారి అధికారంలోకి రాగలుగుతుంది. 1760లో పారిశ్రామిక విప్లవానికి బీజంపడిన ఉత్తర ఇంగ్లండ్‌లోని గ్రేటర్ మాంచెస్టర్‌కు మేయర్‌గా పనిచేసి బర్న్‌హామ్ సాధించిన ఘన విజయాలు తక్కువేమీ కాదు.

2017లో నగర బాధ్యతలు స్వీకరించాక... నాలుగు దశాబ్దాలుగా ప్రైవేటు రంగంలో ఉంటూ, నాసిరకం సేవలతో జనాన్ని ఇబ్బందులపాలుచేసిన బస్సు రవాణాను తిరిగి ప్రభుత్వ రంగ నియంత్రణలోకి తీసుకొచ్చారు. బస్సులు, ట్రామ్‌లు, సైక్లింగ్ మార్గాలను అనుసంధానిస్తూ లండన్ తరహా 'బీ నెట్ వర్క్'ను ఏర్పాటుచేశారు. ప్రజలకు మెరుగైన, చవకైన ప్రయాణ సదుపాయాన్ని కల్పించారు. గ్రేటర్ మాంచెస్టర్‌ను యూరప్‌లోనే అత్యంత పర్యావరణహిత నగరాల్లో ఒకటిగా మార్చేందుకు కృషి చేశారు. ఈ విజయాలే ఈ నెల మొదట్లో మాంచెస్టర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆయన్ను ఎంపీగా నెగ్గించాయి. బర్న్‌హామ్ ప్రధాని పదవికి పోటీపడగలరని ఎవరూ అనుకోలేదు. పార్లమెంటుకొచ్చి నిండా నెల రోజులు కాకుండానే పార్టీ నాయకత్వానికి సంసిద్ధమని ఆయన ప్రకటించటం, స్టార్మర్ ప్రధాన ప్రత్యర్థిగా అంతవరకూ అనుకున్న మాజీ ఆరోగ్యమంత్రి వెస్ స్ట్రీటింగ్ బర్న్‌హామ్‌కే మద్దతిస్తున్నట్టు ప్రకటించటంతో అందరూ విస్మయపడ్డారు. నిజానికి 2024 ఎన్నికల్లో లేబర్ విజయంలో స్టార్మర్ దీక్షాదక్షతలొక్కటే పనిచేయలేదు. అప్పటికే అంతర్గత కలహాలతోవున్న కన్సర్వేటివ్ పార్టీ బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి సునాక్‌లను ప్రధానులుగా తెచ్చినా కుదుటపడలేకపోయింది. ఈ రాజకీయ అస్థిరత ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. ఇలాంటి దశలో స్టార్మర్ పగ్గాలు చేపట్టి పార్టీని తీవ్ర వామపక్ష విధానాలనుంచి మధ్యేవాద పథానికి తీసుకొచ్చారు. గతంలో లేబర్ నేత టోనీ బ్లెయిర్ ప్రధానిగా దేశాన్ని భ్రష్టుపట్టించిన వైనం జనం మరిచేలా చేసి, తటస్థుల ఓట్లు సైతం రాబట్టారు. అయితే ఎన్నికల్లో నెగ్గటం వేరు... ప్రభుత్వాధినేతగా సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించి, దేశాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించటం వేరు. ఈయూ నుంచి తప్పుకుంటే దేశం బ్రహ్మాండంగా పురోగతి సాధిస్తుందని నమ్మి పదేళ్ల క్రితం దానివైపు మొగ్గిన జనం అన్నివిధాలా నష్టపోయామని ఆలస్యంగా గ్రహించారు. తిరిగి ఈయూలో చేరాలనే స్వరాలు పెరిగాయి. ఈ విషయంలో తన వైఖరేమిటో స్టార్మర్ చెప్పలేదు. అసమానతల్నీ, దారిద్ర్యాన్నీ పారదోలటానికి... జనం ఎదుర్కొంటున్న ఆవాస సమస్యను అధిగమించటానికి ఏం చేయాలన్న ప్రణాళికలకు బదులు అంతకంతకూ బలపడుతున్న తీవ్ర మితవాద పక్షం రీఫామ్ యూకే పార్టీని ఎలా ఎదుర్కొనాలన్న అంశంపైనే ఆయన దృష్టి పెట్టారు. నైజెల్ ఫరాజ్ నాయకత్వంలోని ఆ పార్టీని అనుకరించే ప్రయత్నం చేశారు. గాజాలో ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని సమర్థించటం, దాన్ని ఖండిస్తూ ఉద్యమించిన పాలస్తీనా యాక్షన్ సంస్థను ఉగ్రసంస్థగా ప్రకటించటం, వలసలపైనా ఆంక్షలు విధించటంలాంటివి చేశారు. ఫరాజ్ పార్టీని కాపీ కొడితేనే దాన్ని ఓడించటం సులభమన్న ఆయన తెలివితక్కువతనం లేబర్ పార్టీకి శాపంగా మారింది. ఉత్తర ఇంగ్లండ్, మిడ్‌లాండ్స్ వంటి కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో లేబర్ చేతుల్లోవున్న వేలాది కౌన్సిలర్ స్థానాల్నీ, కౌన్సిళ్లనూ ఫరాజ్ పార్టీ కైవసం చేసుకుంది. జాతీయ సర్వేల్లో సైతం ఏకంగా 27 శాతం వరకూ ఓటింగ్ సాధించి లేబర్‌ను మూడో స్థానంలోకి నెట్టింది. దాంతో లేబర్ ఎంపీలంతా వణికిపోయారు. స్టార్మర్‌ను సాగనంపకుంటే భవిష్యత్తు శూన్యమని గ్రహించారు. నైతికత, సిద్ధాంతాలు లేకుండా గాలివాటు రాజకీయాలకు పాల్పడితే జనం మెచ్చరని స్టార్మర్ ప్రస్థానం నిరూపించింది. బర్న్‌హామ్ ఆయన్నుంచి గుణపాఠం నేర్చుకుని సమర్థ పాలన అందించగలిగితే లేబర్ కోలుకోవటం ఖాయం.

## 24 గంటల్లో 300 మి.మీ. వర్షపాతం!

దేశంలోని పలు రాష్ట్రాలను భారీ వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. అటు ఈశాన్య రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్‌ను హఠాత్తుగా వచ్చిన వరదలు ముంచెత్తగా.. ఇటు దేశ ఆర్థిక రాజధాని ముంబైని రికార్డు స్థాయి వర్షపాతం అతలాకుతలం చేస్తోంది. కొండచరియలు విరిగిపడటం, నదులు ఉప్పొంగడంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో ప్రజాజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.అరుణాచల్ ప్రదేశ్‌లో కురిసిన అతిభారీ వర్షాలు ఊహించని జలప్రళయాన్ని సృష్టించాయి. ముఖ్యంగా కేయీ పన్యోర్, లోయర్ సుబన్‌సిరి జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడటంతో పాటు ఒక్కసారిగా ఫ్లాష్ ఫ్లడ్స్ సంభవించాయి. యాజలి, పోసా, యీయీ వంటి గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. వందలాది ఇళ్లు, వేల ఎకరాల్లో సాగు చేసిన వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పోసాలోని కాలనీలో సుమారు 15 నివాస గృహాలు వరద ఉద్ధృతికి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఓ ప్రధాన రహదారి వంతెన వరద నీటిలో కొట్టుకుపోవడంతో పలు ప్రాంతాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.తక్కువ సమయంలోనే అత్యంత భారీ వర్షపాతం నమోదు కావడం వల్ల నదులలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగి ఈ ఘోర పరిస్థితి తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. ఈ వరదల ధాటికి పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందుతోంది. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేశాయి.అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న ఈ భారీ వర్షాల ప్రభావం దిగువన ఉన్న అసోం రాష్ట్రంపై పడే అవకాశం ఉంది. అరుణాచల్ నదుల నుంచి వచ్చే వరద నీటి వల్ల అసోంలోనూ వరద ముప్పు పొంచి ఉండటంతో అక్కడి ప్రభుత్వం తీవ్ర అప్రమత్తత ప్రకటించింది. ప్రజలు ఎవరూ నదీ తీర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు, దేశ ఆర్థిక రాజధాని ముంబైని సైతం భారీ వర్షాలు ముంచెత్తాయి. మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నవీ ముంబైతో పాటు నగరంలోని పలు కీలక ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. ప్రసిద్ధ దాదర్ స్టేషన్‌లో రైలు పట్టాలపై భారీగా నీరు నిలిచిపోవడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లు నీట మునిగాయి. అనేక చోట్ల రహదారులపై మోకాళ్ల లోతు వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ మైళ్ల మేర నిలిచిపోయింది. గడిచిన 24 గంటల్లోనే నగరంలో ఏకంగా 300 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (ఃఓఅ) వెల్లడించింది. ముంబైలోని పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ అత్యంత ప్రమాదకరమైన 'రెడ్ అలర్ట్' జారీ చేసింది.

## యువత గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

.మెండోరా ఎస్సై సుహాసిని.



**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్25** మన ఊరు – మన భద్రత' కార్యక్రమంలో భాగంగా గురు వారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెండోరా ఎస్సై,విద్యార్థులు, ఉపాధ్యాయులు పోచం పాడ్ ఎక్స్ రోడ్ వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు . మానవ హారం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా మెండోరా ఎస్సై సుహాసిని యువత గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గ్రామస్తులకు, విద్యార్థుల కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అనంతరం మత్తు పదార్థాల నష్టాలపై విద్యార్థుల కు, గ్రామస్తులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ :– పోచం పాడ్ ఎక్స్ రోడ్ ఏర్పాటు చేసిన మానవ హారం ఫొటో

## రైతన్నల పంటకు భద్రత గ్రామీణ వ్యవసాయ వికాసమే మన ప్రభుత్వ సంకల్పం



**ప్రజా జ్యోతి,బాల్కొండజూన్25** భీంగల్ మండలం బాచాన్‌పల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సొసైటీ గోడౌన్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసి, పనులను ప్రారంభించాను.మన రైతన్నలు పండించిన పంటలకు సరైన నిల్వ సదుపాయం కల్పించడమే మన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఈ గోడౌన్ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి మీకు అందుబాటులోకి తెస్తాం

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి )జూన్ 25** ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ నిజామా బాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ యోగితా రా ణ కు వినతి పత్రం అందజేశారు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా జర్నలిజన్ని నమ్ముకుని 95% జర్నలిస్టు వేతనాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు

## కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కిన భారత గ్యాస్ సిబ్బంది

**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్25** కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం సహజవాయువు మంచితశాఖ హైదరాబాద్ పౌర శాఖ కమిషనర్ ఆదర్శనగర్ జిల్లాలోని ఎల్పిజి గ్యాస్ లబ్ధిదారులందరికీ బయోమెట్రిక్ ఆధార్ జూన్ 30 పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు పౌరసరాపల శాఖ ఆదేశాలు జారీ చేశారు.కానీ బాల్కొండ మండల కేంద్రంలో బయోమెట్రిక్ పూర్తి కాలేదని గత ఎనిమిది నెలలుగా లబ్ధిదారులకు భారత్ గ్యాస్ సిబ్బంది సిలిండర్ ఇవ్వకపోవడం పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్లు జూన్ 30 వరకు సమయం ఉన్న వీరు తమకు నచ్చినట్లు ప్రవర్తించడం భారత్ ఇన్వైస్ ప్రింట్ పైన రేట్ 1017 భారత్ గ్యాస్ సిబ్బంది మాత్రం ఒక్క వెయ్యి 60 రూపాయలు ఒక్క సిలిండర్ వెంబట తీసుకోవడం, మరియు కలెక్టర్లు ఆదేశించినట్లు ఇంటి వద్దకు రాకుండా బాల్కొండ లోని భారత గ్యాస్ ఆఫీస్ వద్ద ఉండి ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని జనాలు ఆరోపిస్తున్నారు. దీనిమీద కలెక్టర్ స్పందించి స్పందించి వెంటనే భారత్ గ్యాస్ ను ప్రజల ఇంటి వద్దకు భారత్ గ్యాస్ సిబ్బంది ఇంటి వద్దకు డోర్ డెలివరీ చేయాలని ప్రజల ఆరోపిస్తున్నారు. వచ్చేటట్లు ఇన్ వాయిస్ ఉన్న రేటు కన్నా ఎక్కువ రేటు తీసుకునేటట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలకు ఇప్పటికైనా న్యాయం చేయాలని ప్రజలు వాపోతున్నారు.కలెక్టర్ ఆదేశించిన పట్టించుకోవడం భారత్ గ్యాస్ సిబ్బందికి చెల్లిందని ప్రజలు వాపోతున్నారు.

# అంబట్ పల్లిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.






**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని అంబటిపల్లి గ్రామంలో అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ లక్ష్యంగా గురువారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ( నాకాబంది ) ఆపరేషన్ నిర్వహించారు. కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశాల మేరకు మహదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, మహదేవపూర్ ఎస్‌హెచ్ ఓ సాంబమూర్తి, మహదేవ్‌పూర్ ఎస్ఐ జె. రమేష్ , కాళేశ్వరం ఎస్ఐ భగవంత్,పలిమేల ఎస్ ఐ సాయి శశాంక్, మరియు పోలీసు సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలను సేకరించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా 30 లీటర్ల గుడుంబాను సీజ్ చేసారు, మొత్తం 65 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 6 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. డిక్యుమెంట్ లేని వాటికీ జరిమానా వేయడం జరిగింది, అలాగే గ్రామంలో గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుడుంబా సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల మరియు సామాజిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతో గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# గల్ఫ్ దేశాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలు



**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విదేశాల్లో ఉంటున్న తెలుగు ప్రవాసీయులకు కనీస అవగాహన లేదని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ వెల్లడించింది. వారి ఓటు హక్కును కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరింది. గల్ఫ్ దేశాల్లో ఉన్న దాదాపు 8 నుంచి 10 లక్షల మంది తెలుగు వారిలో అత్యధికులు బ్లూ కాలర్ కార్మికులేనని.. వారికి ఈ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు డిజిటల్ సదస్సులు నిర్వహించాలని సాటా జనరల్ సెక్రటరీ ముజమ్మిల్ షేక్ డిమాండ్ చేశారు.దేశంలోని ఓటర్ల జాబితా సవరించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే తెలంగాణలో ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే సర్వే పూర్తి కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసీయులలో ఆందోళనకు కారణమవుతోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ నుంచి చాలా మంది గల్ఫ్ దేశాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో ఉపాధి కోసం వెళ్లిన లక్షలాది మంది తెలుగు ప్రజలకు ఈ ఓటర్ల నమోదు, జాబితా వెరిఫికేషన్ ప్రక్రియపై సరైన సమాచారం లేకపోవడంతో వారు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రవాస తెలుగు వారి రాజకీయ, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చొరవ చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఏపీలో జులై 14వ తేదీ వరకు గడువు విధించగా.. తెలంగాణలో జులై 24వ తేదీ వరకు ఈ సవరణల ప్రక్రియ కొనసాగనుంది. ఈ విషయమై సాటా జనరల్ సెక్రటరీ ముజమ్మిల్ షేక్ మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి దాదాపు 8 నుంచి 10 లక్షల మంది ప్రజలు విదేశాల్లో నివసిస్తున్నారని అంచనా వేశారు. అసలు సాఐఖీ అంటే ఏమిటి? ఎన్నారైలు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలా? వివరాలు అప్‌డేట్ చేయాలా? లేదా అధికారుల నుంచి వచ్చే వెరిఫికేషన్ అభ్యర్థనలకు ఎలా స్పందించాలి? అనే విషయాలపై ఎన్నారైలకు కనీస అవగాహన లేదని ముజమ్మిల్ తెలిపారు. ఈ సమాచార లోపం వల్ల చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని.. ఇది వారి ఓటు హక్కుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.విదేశాల్లో ఉన్న తెలుగు వారిలో, ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న వారిలో దాదాపు 70 శాతం మంది సాధారణ రోజువారీ కార్మికులేనని ముజమ్మిల్ షేక్ గుర్తుచేశారు. వీరికి టెక్నాలజీపై పట్టు, ఇంటర్నెట్ సౌకర్యాలు చాలా పరిమితంగా ఉంటాయన్నారు. పైగా వీరికి రెండేళ్లకు ఒకసారి మాత్రమే స్వదేశానికి వచ్చేందుకు సెలవులు లభిస్తాయని వివరించారు. కేవలం ఓటరు నమోదు సమస్యలను, వెరిఫికేషన్ ఐడెంటిటీని పరిష్కరించుకోవడం కోసం వారు అంతంత మాత్రమే ఉన్న జీతాలతో వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని అత్యవసరంగా స్వస్థలాలకు ప్రయాణమై రావడం ఎంతమాత్రం సరైంది కాదని అన్నారు.ఈ సమస్యను అధిగమించడానికి సాటా సంస్థ ఆధ్వర్యంలో సౌదీ అరేబియాలోని తెలుగు సంఘాలు, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రవాసీయులలో స్వచ్ఛందంగా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో పేర్లు అలాగే కొనసాగేందుకు ఏం చేయాలనే దానిపై ఎన్నారైలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అయితే, కేవలం స్వచ్ఛంద సంస్థల ప్రచారం సరిపోదని ప్రభుత్వాలు అధికారికంగా ప్రత్యేక అధికారులను నియమించి గల్ఫ్, ఇతర విదేశీ తెలుగు కమ్యూనిటీలతో వర్చువల్ సెమినార్లు నిర్వహించాలని సాటా కోరింది. ఆన్‌లైన్ ద్వారానే సులభంగా ఓటరు ప్రక్రియను పూర్తి చేసేలా విధివిధానాలను సులభతరం చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది

# ఇరవై రోజుల్లో వీటి ధరలు 15 శాతం నుంచి 20శాతం



**హైదరాబాద్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా పేద, మధ్య తరగతి వర్గాలపై ఇప్పటికే గ్యాస్, ఇంధన, నిత్యావసర సరకుల ధరల భారం పడింది. వీటి ధరలు పెరగడంతో ఆయా వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయా వర్గాలకు మరో బిగ్ షాక్ తగిలింది. ప్రస్తుతం సన్నబియ్యం ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.గడిచిన ఇరవై రోజుల్లో వీటి ధరలు ఏకంగా 15 శాతం నుంచి 20శాతం వరకు పెరిగినట్లు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ రకాలపై ఈ ప్రభావం భారీగా కనిపిస్తోంది. గతంలో కిలో రూ. 46 నుంచి రూ.55 ఉంటే.. ఇప్పుడు స్టీం, రారైస్ తక్కువ రకం, ప్రీమియం క్వాలిటీని బట్టి రూ.55 నుంచి రూ.63 వరకు చేరాయి. పావుకిలో బియ్యం బ్యాగ్ పై సుమారు రూ. 180 నుంచి రూ.200 పెరుగుదల చోటు చేసుకుంది.

**సన్నబియ్యం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలివే..**

తెలంగాణలో ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఖరీఫ్ లో సాగైన పంట ఉత్పత్తులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు భారీగా వెళ్లాయి. ప్రభుత్వం వద్ద అవసరానికి మించిన సుమారు 10లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలలుగా ఈ ధాన్యం మార్కెట్లోకి రాకపోవటంతో బియ్యం కొరత ఏర్పడింది.

ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లో గతంకంటే సన్నాల సాగు తగ్గినట్లు మిలర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో దిగుబడులు భారీగా తగ్గాయి.

తుంగభద్ర డ్యాంకు మరమ్మతుల కారణంగా కర్ణాటక ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో యాసంగిలో పంటకు విరామం ప్రకటించింది. ఫలితంగా అక్కడి వ్యాపారులు తెలంగాణలోని నిజామాబాద్, బాన్సువాడ, బోధన్, నారాయణపేట, గద్వాల ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో సన్నధాన్యం కొనుగోళ్లు జరిపి ఆ రాష్ట్రంలోని వివిధ నగరాలకు తరలించారు. దీంతో ఇక్కడ సన్నధాన్యం కొరత ఏర్పడింది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ క్రమంలో మిల్లర్లు పెద్దమొత్తంలో సన్నధాన్యం నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని.. ఫలితంగా సన్న ధాన్యం కొరత ఏర్పడిందని చెబుతున్నారు.

తెలంగాణలో ఐదు లక్షల టన్నుల సన్న ధాన్యం వేలం పూర్తయ్యి ఈ నిల్వలు త్వరగా మార్కెట్లోకి వస్తే ధరలు తగ్గే అవకాశం ఉందని బియ్యం ఎగుమతిదారులు పేర్కొంటున్నారు.

## వృద్ధ దంపతుల భూమిని కబ్జా చేసిన మంత్రి, ఎమ్మెల్యే

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రగిరి వైసీపీ ఇంచార్జ్

**తిరుపతి :** రాత్రి పట్టాలు రద్దు చేసి, పగలు మరో రిజిస్ట్రేషన్ చూపిస్తున్నారు. చంద్రగిరి ప్రజలు ఎప్పటికప్పుడు తమ పట్టాలు ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలని చంద్రగిరి వైకాపా ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. . ఓ వృద్ధ దంపతులు కొన్న భూమిని, కూటమికి చెందిన మంత్రి అనగాని, ఎమ్మెల్యే నాని కబ్జా చేశారు.. తిరుపతి రూరల్ తహశీల్దార్ జనార్దన్ రాజు ఓ టీడీపీ కార్యకర్త, అశోక్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేయించేలా డాక్యుమెంట్ సృష్టించారు.. ఎమ్మెల్యే నాని కోట్లలో అవినీతికి పాల్పడుతూ, వేలకోట్ల ఆస్తులు కాజేస్తున్నారు.. ధర్నాలు చేసే స్థాయికి బాధితులను తోసుకొచ్చారంటే చంద్రగిరిలో అక్రమాలు భారీగా జరుతున్నాయని అర్థం. మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోత్సాహంతోనే కలెక్టర్ బదిలీ కాలేదు. ప్రభుత్వ భూములు మ్యుటేషన్ చేసి, ఎమ్మెల్యే నాని పట్టాలు చేయిస్తున్నారు.. చీఫ్ సెక్రటరీ స్థాయికి వెళ్లాల్సిన కలెక్టర్, ఇలాంటి తప్పులు చేసి భవిష్యత్ పాడు చేసుకోవద్దు. తుడా అప్రూవల్ రావాలంటే 2 నెలలు పడుతుంది... అలాంటిది అవిలాల భూమికి రెండు వారాల్లో ఎలా అప్రూవల్ వచ్చిందని అన్నారు. దీనికి బాధ్యుడు రూరల్ తహసీల్దార్ జనార్ధన్ రాజు. సంతకాలు పెట్టడానికే తహశీల్దార్ జనార్ధన్ రాజును ఇక్కడకు నాని తీసుకొచ్చారు. 2 ఏళ్ల తరువాత జనార్ధన్ రాజు జైలుకు వెళ్లడం ఖాయం. జనార్దన్ రాజుపై అన్ని రకాల విచారణలు చేయిస్తాం. ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రి ఎలా పట్టా చేయించారు...? అక్రమంగా పట్టాలు చేసుకున్న వాటిని రద్దు అయ్యేలా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే నాని మాటలు నమ్మి తమ ఆధార్ లతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. రూ.100 కోట్ల భూమిని కొనుగోలు చేసే స్థాయిలో అశోక్ లేదు. అశోక్ ఎవరికీ బినామీనో అందరికి తెలుసు. అది ప్రభుత్వ సభ?. ఆ సభకు వచ్చిన మహిళకు భోజనం కూడా పెట్టలేదు. ఆ సభను, మేము అసలు పట్టించుకోలేదు.. మాపై ఎన్ని కేసులు పెట్టిన వెనకడుగు వేయం. మేము, ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి చేయలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధమని అన్నారు. రాత్రి పట్టా రద్దు చేసి, పగలు రిజిస్టర్ చేసుకొని సామర్థ్యం సామాన్యుడికి ఉందా.. త్వరలోనే అశోక్ వివరాలు ఆధారంతో వెల్లడిస్తాం.స్వర్ణ టవర్స్ లో భూ దందా కార్యాలయం ప్రారంభించారు. అక్కడ నుంచే భూములను ఎలా కొట్టేయాలో ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆరోపించారు.

## వీబీఆర్ కళాశాలలో ఘనంగా పోలీసుల అవగాహనా సదస్సు?

**రేణిగుంట** : యువత సన్మార్గంలో నడిచి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనే సదుద్దేశంతో, గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీబీఆర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒక భారీ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఈగల్' ఇన్‌స్పెక్టర్, గాజుల మన్యం సిఐ మంజునాథ్ ఎస్సై హరీష మరియు వారి పోలీసు బృందం పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ?మాదకద్రవ్యాల నివారణ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్షణికావేశంలో వ్యసనాలకు బానిసలైతే జీవితాలు మరియు కెరీర్ నాశనమవుతాయని హెచ్చరించారు. కళాశాల పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఇన్స్పెక్టర్ మరియు గాజుల మన్యం సిఐ మంజునాథ్ ఎస్సై హరీష బి.వి.ఆర్ కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## రూ. 2కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఎర్ర చందనం అక్రమ రవాణా ను అడ్డు కోవడం లో ప్రతేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్( 32)నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్ర లను ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి డిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు. ? టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ యల్. సుబ్బ రాయుడు ఐ.పి.యస్ గారు ప్రత్యేకంగా అభినందించి రివార్డు లు ప్రకటించారు. శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం తో పాటు, ఎర్ర చందనం కేసు లలో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నిన్నటి దినం అనగా 24.06.2026 వతేదీ సాయంత్రం టాస్క్ ఫోర్స్ బృందం మరియు అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ముగ్గురు వ్యక్తులను అనంత పురం జిల్లా, నార్పల మండలం, బొందల వాడ గ్రామ పొలిమేరలో అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక కారు తో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై తెలిపిన ముద్దాయిలు ఒక ముఠా గా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్ గా చేసి ఎక్కువ మొత్తం లో డబ్బులకు డిల్లీ, తమిళనాడు మరియు కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలు గా చేసి వాటిని అనంత పురం జిల్లా, నార్పల మండలం, అనంత పురం డివిజన్, రేంజ్ మరియు ఫారెస్ట్ సెక్షన్, దుర్గం ఫారెస్ట్ బీటు పరిధి లో బొందల వాడ గ్రామము నుండి బొమ్మలాట పల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గం లో జయరామయ్య కు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేసి దాచిన 109 ఎర్ర చందనం దుంగల తో సహా పై ముగ్గురు వ్యక్తులను మరియు ఒక కార్ ను స్వాదినం చేసుకోవడం అయినది. డిల్లీ, తమిళనాడు మరియు కర్ణాటక లోని ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనము తో సహా విలువ సుమారు 02 కోట్లు గా ఉంటుందని అంచనా వేయడం జరిగింది.ఈ స్మగ్లింగ్ లో ఇతర ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

**సికింద్రాబాద్ :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్ మండిపడ్డారు. ఇటీవల నీట్ పరీక్షకు సంబంధించిన పరీక్ష పత్రాలు లీకైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడంలో పూర్తి విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు.నీట్ పరీక్ష రద్దవడంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యలకు చేసుకున్నారని ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు కట్టి నేర్చుకున్న విద్య పేపర్ లీకేజీతో పూర్తిగా నీరుగారిపోయిందని అన్నారు.. ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల్లో విద్యార్థులలో ఎండగడుతున్నట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది వైద్య విద్యార్థులు రాసి నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష పత్రాలు లీక్ అవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు తార్కానమని అన్నారు. ఇటీవల రద్దయిన నీట్ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 1,32,000 కోట్ల రూపాయలను విద్యార్థుల నుండి తీసుకున్నారని అన్నారు. విద్యార్థుల నుండి పరీక్షలు అన్నీ పద్యంలో తీసుకున్న 1,32,000 కోట్ల డబ్బు దాదాపు 5 రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కు సమానమని చెప్పారు. త్వరలోనే విద్యార్థులతో సమావేశమై నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులకు అన్ని వివరాలు తెలియజేస్తామని అన్నారు.

## గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి:

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లావ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాలు, ప్రహరీ, కిచెన్ షెడ్లు వేగవంతం చేసి వెంటనే ఈనెల 30 లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈజీఎస్ పెండింగ్ పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ఈజీఎస్ కింద మంజూరైన పనులు సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో

**0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి**
**నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి**
**ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**పోస్టర్ల ఆవిష్కరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా :** ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియో పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్. అధికారులు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు. 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలని, ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్ధన సమయంలో, నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పిల్లలకు వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు.

**నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి**

జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,33,695 మందికి జూలై (వచ్చే నెల) 13వ తేదీన వేస్తారని, అదే నెల 20వ తేదీ వరకు ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి అందేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని పూర్తి చేసి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.×

**వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలి**

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అన్ని ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలార్ల్బ్రైడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గాయత్రీ మంత్రాన్ని ఉపాసిస్తే సృష్టికి ప్రతి సృష్ఠిచేసే శక్తి వస్తుంది

**– శ్రీశ్రీశ్రీ త్రీదండి అహోబీల రామానుజ జియార్ స్వామి.**

**హైద్రాబాద్ :** ఎస్ వి ఎస్ ట్రస్ట్ మరియు శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సంఘం– తెలంగాణ సంయుక్త అధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తి అన్ని జిల్లాలకు 8చెందిన శ్రీ వైష్ణవ వటువులు 50 మందికి " సామూహిక ఉచిత ఉపనయన సంస్కారం" కార్యక్రమం, ఎల్ బి నగర్ లోని ట్రస్ట్ భవనంలో నిర్వహింపబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య – అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారు వటు వులందరికి " బ్రహ్మోప దేశాన్ని" చేశారు. ఈ సందర్భంగా వారు అనుగ్రహ భాషణం చేస్తూ గాయత్రీ మంత్ర) వైశిష్ట్యాన్ని వివరించారు. విశ్వామిత్ర మహర్షి 'గాయత్రీ మంత్రాన్ని ఉపాసించి సృష్టికి ప్రతిప్పష్టి చేశారని ,అంతటి శక్తిని పొందారని తెల్పారు – వటువులు నిత్యం గాయత్రిని ఉపాసిస్తే అమితమైన శక్తిని పొందుతారన్నారు .ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్లన్న శ్రీ శ్రీ శ్రీ (త్రి)దండి దేవనాధ జీయర్ స్వామి వారు వటువుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ, ఉత్తమో త్తమజన్మా మానవ జన్మా అని మానవజన్మ పొందిన జీవునికి జరిపే సంస్కారాలలో భాగంగా "ఉపనయన సంస్కారం" ఉత్కృష్టమైనది అని తెలిపారు. ఈ ఉపనయన సంస్కారం ద్వారా వేదాద్యాయనం ప్రారంభము అతుందన్నారు. ఉపసయన సంస్కారం పొందనివాడు భ్రష్టు డౌతారని జన్మ వ్యర్థ మౌతుందన్నారు. గాయత్రి) ఉపాసన ద్వారా లౌకీక విద్యలలో ఏకాగ్రత, చైతన్యత కల్గుతుందని తద్వారా ఉత్తమ సంస్కారం కలిగినవారుగా సమాజంలో చక్కని జీవితాన్ని గడువుతారని తెలిపారు.అనంతరం సంధ్యా వందనం పుస్తకాన్ని శ్రీ దేవనాథ్ జియార్ స్వామి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ాలూట్రస్ట్ ఛైర్మన్ కే. యాదగిరాచార్యులు జనరల్ సెక్రెటరీ లక్ష్మీనాధా చార్యాలు శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సనీఘనీ తెలంగాణ, రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి పిచర కృష్ణ , పొడిచేటి రామకృష్ణ – ట్రస్ట్ సభ్యులు" శటగోపాచార్య–మాధవాచార్య – వరదా చార్యులు ,నరేంద్రా చార్యులు సంఘ నాయకులు, యాదగిరిచార్య – శశికిరన్ యాజ్ఞాకులు జగన్నాధాచార్య, దరిపిల్ల లక్ష్మ నాచార్యులు, మరియు మహిళా విభాగాం అధ్యక్షురాలు ప్యారకీ అరుణ– గీత ,హైదరాబాద్ మహానగర కార్యవర్గసభ్యులు, శ్రీనివాసారి. జనార్ధనా చార్య తదితరులు నిర్వహించడంలో పాల్గొన్నారు.వటువులకు సంబందించి బందువులు మిత్రులు 500 పైగా పాల్గొని దిగ్వజమం చేసినారు.వటువులకు దీక్షా వస్త్రాలు ఇతర సంబంధిత సామగ్రిని ఉచితంగా పంపినీ చేయడం పట్ల అందరు అభినందనలు వ్యక్తం చేసారు.

## గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాలి

**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం గా పూర్తి చేయాలి**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట :** సిద్దిపేట నియోజకవర్గం లో ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగవంతం కావాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. క్యాంప్ కార్యాలయం లో హౌసింగ్ అధికారులతో మరియు ఎంపీడీఓ లతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు. ఇంకా మంజూరు కానీ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని చెప్పారు పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతం గా పూర్తి చేయాలనీ, పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే చెల్లించాలని చెప్పారు.. పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాలి:అస్థవ్యస్తంగ గ్రామాల్లో చెత్త సేకరణగ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపించిందని చెత్త సేకరణ లో అస్థవ్యస్తంగా అయ్యాయి అన్నారు ట్రాక్టర్ లకు సర్వీసింగ్ లేక మూలకు పడ్డాయని మండి పడ్డారు. హరితహారం లో బిఆర్ఎస్ ప్రభుత్వం లో గ్రామానికి లక్ష ఇస్తే ఈ ప్రభుత్వం లో 76 వేల మొక్కలు మొత్తం మండలానికి ఇవ్వడం పట్ల అశ్చర్యం కలిగిస్తుందన్నారు.. గ్రామాల్లో గత ప్రభుత్వం లో చెత్త సేకరణ చేసి డంప్ యార్డ్స్ లు ఏర్పాటు చేసామని డంప్ యార్డ్స్ వాడుతున్నార,పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దమాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు. దీని పై ఎంపీడీఓ లు ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు, గ్రామాల్లో ప్రతి రోజు ఉదయం పంచాయతీ సెక్రెటరీ ట్రాక్టర్ వెంబడి ఉండాలి చెత్త సేకరణ నిర్వహణ చూడలన్నరు, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే వాన కాలం లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలని చెప్పారు. ఎంపీడీఓ లో గ్రామల్లో ఆకస్మికంగా వెళ్లి పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ మున్సిపల్ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం



**కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ నూతన ప్రహరీ, గోడ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మరియు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్థానిక కార్పొరేటర్ టింకు, కార్పొరేటర్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.? ఈ సందర్భంగా నగర మేయర్ మరియు సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.నగరంలో శాంతిభద్రతలతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు మౌలిక వసతుల కల్పనలో భాగంగా మున్సిపల్ నిధులతో ఈ ప్రహరీ గోడను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్మాణం దోహద పడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ పోలీస్ శాఖకు, మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య ఇదే రకమైన సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు.? ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ల పంపిణీ:శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, నిరంతరం రోడ్లపై ఉంటూ ఎండ, ధూళిని లెక్కచేయక విధి నిర్వహణలో నిమగ్నమయ్యే ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది కంటి ఆరోగ్య రక్షణకై సీపీ గౌష్ ఆలం చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్లను కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణకు కట్టుబడి పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా సీపీ ప్రత్యేకంగా అభినందిం చారు.? ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు సంజీవ్, అంజయ్య, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమీకృత మండల కార్యాలయ సముదాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట :** జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయంన్నీ ప్రారంభించిన తర్వాత మొదటి సారి విచ్చేసినందుకు తహసీల్దార్ నిర్మల మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. భవన సముదాయం లోపల కలియ తిరిగారు. తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, వీసీ హాల్, మీటింగ్ హాల్ గదులను పరిశీలిస్తూ సిబ్బంది అందరూ సౌకర్యంగా పనిచేసుకునే అన్ని సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని తగు సూచనలు చేశారు. ఐఓసి మిగత కార్యాలయాలను కేటాయించిన వారు సైతం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో ఎస్ఐర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే భూభారతి పెండింగ్ అప్లికేషన్లో సైతం త్వరగా డిస్పోజల్ చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.జగదేవ్ పూర్ మండల కేంద్రం పరిధిలోని 41 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి తరచూ మాటర్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ ఈడబ్ల్యుఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నిర్మల,టిజి ఐఐ సి,ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

# పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.




**కరీంనగర్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నేడు పురస్కరించుకుని, తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు కరీంనగర్ జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్నా యి. ఇందులో భాగంగా గురువారం నాల్గవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయం తో నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.? కలెక్టరేట్ ప్రారంభమైన ఈ 2 కిలోమీటర్ల ర్యాలీ గీతాభవన్ చౌరస్తా మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, నర్సింగ్, మెడికల్ కాలేజీల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గీతాభవన్ చౌరస్తాలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన వీధి నాటకం నాటిక, అవగాహన గీతాలు ప్రజలను, తోటి విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి.?అంధకారంలోకి భవిష్యత్తు స్కిట్ ద్వారా కళ్ళకు కట్టినట్లు ప్రదర్శన..ర్యాలీ అనంతరం కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన విద్యార్థులతో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌ను విద్యార్థులకు ప్రదర్శించారు. అనంతరం చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత జీవితాలు ఎలా అంధకారం లోకి వెళ్తాయి, కుటుంబాలు ఎలా నాశనమవుతాయనే విషయాన్ని కళ్ళకు కట్టింది. నర్సింగ్ విద్యార్థినులు తమ నృత్య ప్రదర్శన ద్వారా డ్రగ్స్ రహిత సమాజంపై చక్కని సందేశాన్ని ఇచ్చారు.?ఈ సదస్సులో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సరస్వతి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్, ఏసీపీలు వేణుగోపాల్, విజయకుమార్, యాదగిరిస్వామి, ఆంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఇతర పోలీస్, ఎక్సైజ్ అధికారులు మరియు వివిధ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ పేరిట మోసాలు

## ముగ్గురు అరెస్టు

**మల్కాజ్ గిరి :** సికింద్రాబాద్.. అల్వాల్ పీఎస్ పరిధిలో రెండు పడక గదుల ఇళ్లను ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసారు. పుష్పలత, విశాల్, మహేందర్ సింగ్ లను అరెస్టు చేశాం. మరో నలుగురి కోసం గాలిస్తున్నామని డీసీపీ శ్రీధర్ వెల్లడించారు. అల్వాల్ లో ఉండే జయరాజ్ ప్రభుత్వ కార్యాలయాలలో పైరవీలు చేస్తూ ఉంటాడు. పుష్పలత గతంలో జి.హెచ్.ఎం.సి లో విధులు నిర్వహించేవారు. జయరాజ్,పుష్పలత కలిసి ప్రజలకు రెండు పడక గదుల ఇళ్ళు ఇస్తామని నమ్మించారు. అదే అదునుగా తీసుకుని అల్వాల్ పరిధిలో పరిచయమున్న వ్యక్తులకు లక్ష రూపాయలకే ఇళ్లు ఇస్తామని నమ్మించారు. దాదాపు 2023 నుండి 99 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారని అయన అన్నారు. పలు దఫాలుగా వీరి నుండి డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించగా వీరికి రెండు పడక గదుల ఇళ్ళు కేటాయించలేదని తేలడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉంటుంది కాబట్టి ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని అయన సూచించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967